నిధులున్నా.. పనులు సున్నా

- ఖప్రాయపల్లి-మోత్కూరు రోడ్డు మరమ్మతులకు రూ.5.80 కోట్లు మంజూరు
- పనులు ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు


మోత్కూరులో కంకర తేలిన రోడ్డు


రాజన్నగూడెం వద్ద మట్టి రోడ్డును తలపిస్తున్న తారు రోడ్డు

మోత్కూరు: మండలంలోని ఖప్రాయపల్లి నుంచి మోత్కూరు మున్సిపల్ కేంద్రం వరకు 3.40 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారికి మరమ్మతులు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మతుల కోసం 2021-22లో రాష్ట్ర ప్రభుత్వం రూ.5.80 కోట్లు మంజూరు చేసింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ నేటికీ ఎలాంటి పనులు ప్రారంభించలేదు. నిత్యం ఇసుక లారీలు, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లడంతో ఈ ప్రధాన రహదారి ధ్వంసమై అధ్వాన్నంగా మారింది. మోత్కూరు బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్, సేక్రెడ్ హార్ట్ స్కూల్, రాజన్నగూడెం వద్ద రోడ్డుపై తారు లేచి గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో జోరు వానలు పడకముందే రహదారి మరమ్మతులు పూర్తిచేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

తారు రోడ్డుకు మట్టితో మరమ్మతులు

ఖప్రాయపల్లి నుంచి మోత్కూరు మున్సిపల్ కేంద్రం వరకు ప్రధాన రహదారిపై పడిన గుంతల్లో మట్టి పోసి మరమ్మతులు చేపడుతున్నారు. పెద్ద వర్షం కురిస్తే గుంతలో పోసిన మట్టి కొట్టుకుపోయి రోడ్డంతా బురదమయంగా మారుతుంది. కనీసం వెట్ మిక్స్‌తో నైనా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం రోడ్లు, భవనాల శాఖ వైఫల్యానికి అద్దం పడుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్డు మరమ్మతుల పనులను సత్వరమే చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

బీటీతోనే మరమ్మతులు చేయాలి



"ధ్వంసమైన తారు రోడ్డుకు బీటీతోనే మరమ్మతులు చేయాలి. తారు రోడ్డుకు మట్టితో మరమ్మతులు చేయడం సరికాదు. తారు రోడ్డు గుంతలపై పోసే మట్టి ఒక్క వర్షానికే కొట్టుకుపోయి గుంతలు మరింత పెద్దవయ్యే ప్రమాదం పొంచి ఉంది.

– బయ్యని రాజు, మోత్కూరు

ఇబ్బందులు పడుతున్నాం



"మోత్కూరు మున్సిపల్ కేంద్రం నుంచి రాజన్నగూడెం వరకు ప్రధాన రహదారి ధ్వంసమై గుంతలమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే మరమ్మతులు చేపట్టాలి. పనులు చేపట్టని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి.

– చొల్లేటి నరేష్, మోత్కూరు

పనుల్లో జాప్యం వాస్తవమే

"కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే. పనులు ప్రారంభించడానికి కాంట్రాక్టర్‌పై ఒత్తిడి చేస్తున్నాం. సదరు కాంట్రాక్టర్ ఇతర మండలాల్లో రోడ్డు పనులు చేస్తున్నాడు. అక్కడ పూర్తికాగానే ఇక్కడ చేపట్టేలా చర్య తీసుకుంటాం.

– షహనాజ్, ఆర్అండ్‌బీ డీఈఈ, రామన్నపేట

ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలి


నిరసన తెలుపుతున్న నాయకులు

గుండాల : మండల కేంద్రంలోని 168 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో సేద్యం చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పా స్‌బుక్‌లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, సహాయ కార్యదర్శి మద్దెపురం రాజు, భీష్మాచారి, సత్తయ్య, ఎల్లయ్య, కుమారస్వామి, భిక్షమయ్య, యాదగిరి, నర్సమ్మ, సైదమ్మ, ఈశ్వరమ్మ, పూర్ణమ్మ, శంకరమ్మ, కళమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలి

ఆలేరురూరల్ : 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట మంగళవారం ఆ పార్టీ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్యతో పాటు మరో 146 మందిపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు రాజద్రోహ కట్రతో పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతులను అనిచివేయాలని ప్రజా సంఘాల నాయకులపై, మేధావులపై కుట్రపూరితంగా పెట్టిన ఉపా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అడివయ్య, సహదేవ్, బీరయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, సిద్దులు, శ్రీశైలం, యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


ఎమ్మెల్సీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

బీబీనగర్: ముదిరాజ్‌లను కించ పరుస్తూ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని కొండమడుగు గ్రామంలో మంగళవారం ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పెంటయ్య, శ్రీనివాస్, బాలయ్య, గోపాల్, జాంగీర్, ఎట్టయ్య, రాజమల్లేశ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక


ఉపాధిహామీ పనుల రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

మోటకొండూర్: మోటకొండూర్ మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రెండో విడత సామాజిక తనిఖీ పూర్తి చేసి మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి సమక్షంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 13రోజుల పాటు 18 గ్రామపంచాయతీల్లో జనవరి 2020 నుంచి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ వివరాలను పరిశీలించారు. రూ.6.31కోట్లకు సంబంధించి ఆడిట్ నిర్వహించి అందులో రూ.24,987 రికవరీ చేయాల్సిందిగా గుర్తించారు. ఇందులో ఈసీలకు రూ.9,834, టీఏలకు రూ.14,153, టెక్నికల్ అసిస్టెంట్ స్వామికి రికార్డులు సరిగా లేనందున రూ.వెయ్యి, గిరిబోయినగూడెం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఒకరి బదులు మరొకరిని పని చేయించినందుకు రూ.వేయి జరిమాన విధించారు. కాగా.. పల్లె ప్రకృతి వనంలో 100శాతం మొక్కలు బతికిన గ్రామపంచాయతీలుగా వర్టూర్, దిలావర్‌పూర్, కొండాపూర్ ఉండగా సికింద్రనగర్ పంచాయతీలో 65శాతం మొక్కలు బతికాయి. అత్యధిక ఉపాధి హామీ పనులు జరిగిన గ్రామంగా మాటూర్ నిలిచింది. సికింద్రనగర్‌లో అతి తక్కువ ఉపాధి హామీ పనులు జరిగాయి. సమావేశంలో ఏపీడీ శ్యామల, ఎంపీడీఓ వీరస్వామి, ఏపీఎం సత్యనారాయణ, ఎస్ఆర్‌పీ భద్రునాయక్, విజిలెన్స్ అధికారి ఆదిత్యవర్ధన్ తదితరులున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి


మోటకొండూర్: విద్యార్థులతో కెనరా బ్యాంక్ అధికారులు, ఉపాధ్యాయులు


మోత్కూరు : క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

మోటకొండూర్: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫైనాన్స్ లిటరేచర్ పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉమాశేఖర్, కిష్టయ్య, దానయ్య, మధుసుదన్, సత్యనారాయణ, రమాదేవి, సత్తిరెడ్డి, విశ్వరూపం పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన ఉండాలి

మోత్కూరు : విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన ఉండాలని ఎస్‌బీఐ మోత్కూరు బ్రాంచి మేనేజర్ జి.సురేందర్ అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఎల్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఎ.సాయిప్రసాద్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు టి.అంజయ్య, అగ్గిరాములు, గిరివర్ధన్, రవి, ఉపాధ్యాయులు రాంప్రసాద్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకన్న, సీఆర్‌పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

భువనగిరిటౌన్ : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి సీడబ్ల్యూసీ చైర్మన్ జయశ్రీ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నిమ్మయ్య, నర్సంగ్‌రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


చెక్కు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట : పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్న కందుకూర్ గ్రామానికి చెందిన కోళ్ల సత్తయ్యకు మంజూరైన రూ.8లక్షల రుణ మంజూరీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. సహకార సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, వంగపల్లి ఉపసర్పంచ్ రేపాక స్వామి, పల్లెపాటి బాలయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి


రక్తదానం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

యాదగిరిగుట్ట : రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని ఆర్టీసీ నల్గొండ రీజనల్ మేనేజర్ శివశంకర్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారికి సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ. రక్తదానంపై అపోహలు వీడాలన్నారు. రక్తదాన శిబిరంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్, ఉద్యోగులు, పీహెచ్‌బీ డ్రైవర్లు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఆక్రమించుకున్న భూములను ఇప్పించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్సీలకు పంపిణీ చేసిన భూములను కొంతమంది ఆక్రమించుకున్నారని ఆ భూములను బాధితులకు ఇప్పించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సర్వే నంబర్లు 227 నుంచి 239లో 135 ఎకరాల ప్రభుత్వ భూమిని 60మందికి పంపిణీ చేశారన్నారు. కొందరు నాయకులు మాయమాటలు చెప్పి ఆ భూమిలో ఎయిర్ పోర్ట్ పడుతుందని, కాలువ పడుతుందని తక్కువ ధరలకు కాజేశారని ఆరోపించారు. తమ భూములను తమకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీనివాస్, కనకయ్య, రాజు, రవి, భూనిర్వాసితులు సిరిపురం ఎల్లమ్మ, ముద్దిపాక బుచ్చమ్మ, గందమల్ల చంద్రకళ, లక్ష్మి, ఇంద్ర, ఉప్పలమ్మ, నర్సమ్మ, కిష్టమ్మ, కొమురమ్మ, రాధ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి


మాట్లాడుతున్న మంచాల మధు

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత విద్యాసంవత్సరం నుంచి బిల్లులు సక్రమంగా రాక, నిర్వాహకులు బయట అప్పులు చేసి వండి పెడుతున్నారని అన్నారు. సకాలంలో బిల్లులు రాని కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న ఎంఈఓ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో అంజమ్మ, వెంకటమ్మ, శివమ్మ, శ్యామల, కవిత, సరస్వతి తదితరులు ఉన్నారు.

ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

మోత్కూరు : ఈ నెల 29న తిరుమలగిరిలో నిర్వహించనున్న ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరులోని 6వ వార్డు, 13వ బూత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్ స్వామి, పట్టణ కార్యదర్శి మల్లేష్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ఈ నెల 29న నిర్వహించనున్న తుంగతుర్తి నియోజకరవర్గ ప్రగతి నివేదన బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

విద్యతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం


కంప్యూటర్లు, ఫ్యాన్లు అందజేస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : విద్యతోనే ఆర్థిక అభివృద్ధి సాధించొచ్చని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని మదర్సాకు మంగళవారం రూ. 2లక్షల విలువ చేసే కంప్యూటర్లు, ఫ్యాన్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రవికుమార్. జగన్, సలావుద్దీన్, కైరంకొండ వెంకటేశం, మజహార్, అవైజ్‌చిస్తీ, నజీర్, రఘుబాబు. బాలరాజ్. శివ నాంద తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలంలోని నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన పొట్బోళ్ల ఎల్లస్వామి ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన ఉద్దగిరి నగేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, ఉలిపె మల్లేశం, బెలిద నాగేశ్వర్, బోళ్ల శ్రీనివాస్ , గరిసె రవి, పలుసం బాల రాజు, పలుసం సతీష్, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న మధుసూదన్

మోటకొండూర్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గడసంతల మధుసూదన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు పరిష్కరించి వెంటనే ప్రమోషన్లు కల్పించాలన్నారు. పాఠశాలలో స్కావేంజర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూళ్ల ఉమాశేఖర్, మహదేవ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి వినోద్‌కుమార్, సత్యనారాయణ, నరేష్, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన దయ్యాల మధు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మధు చిన్ననాటి స్నేహితులు మంగళవారం రూ. 12వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల సంతోష్‌రెడ్డి, రామచంద్రం, ఆజాపాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులకు సన్మానం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో లైట్ మోటార్ వెహికిల్ నూతన కమిటీ సభ్యులను మంగళవారం పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అవిశెట్టి నర్సింహ, వర్కాల రాము, శంకర్, బొల్లేపల్లి వెంకటేశం, అంతటి నగేష్, రమేష్, పాలెం శంకర్, పస్తం మహంకాళి, ఎస్.కె.జానిబాబు, బోయ రాంచంద్రం, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఆర్‌పీ దేవనబోయిన లింగయ్యకు..

గుండాల : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఉత్తమ సీఆర్‌పీగా ఎంపికైన దేవనబోయిన లింగయ్యను మంగళవారం మండల వనరుల కేంద్రంలో పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వి.శ్రీధర్, ఆ సంఘం మండల అధ్యక్షుడు రాజు, అసోసియేట్ అధ్యక్షుడు గిరివర్ధన్, రాములు, దార శ్రీను, రాములు, రవి, మహేష్, రామకృష్ణ, శ్రీనివాసులు, బసవలింగం, శోభన్‌బాబు, మార య్య, వెంకటేశ్వర్లు, సత్యం, యాదయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి

భువనగిరిటౌన్ : దివ్యాంగులకు విశిష్ట సేవలందించిన హెలెన్ కెల్లర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధరణికోట నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని కేంద్రియ విద్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చాలని కోరుతూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత భవనంలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి కేంద్రీయ విద్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చాలని కోరారు.

పాల సంఘం చైర్మన్‌గా నర్సింహ

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో శివశంకర్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. సంఘం చైర్మన్‌గా ముప్పిడి నర్సింహ, డైరెక్టర్లు ఎడ్ల వీరయ్య, ముప్పిడి శ్రీను, దుద్దు రేణుక, బరిగెల శేఖర్, బర్ల రవి, బరిగెల సూర్య, నారాయణ, చెలగొల్ల మచ్చగిరి, ముక్కముల శ్రీశైలం, మర్రిపెల్లి యాదయ్య ఎన్నికయ్యారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ మదర్ డెయిరీ పాల సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. చైర్మన్‌గా వల్లందాసు ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మలిపెద్ది సోమిరెడ్డి, మచ్చ ప్రభాకర్‌రెడ్డి, కప్పరి నర్సిరెడ్డి, సెక్రెటరీ పొలిచెలిమి అబ్బయ్య, తిరుపెల్లి విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత


క్రికెట్ కిట్ అందజేస్తున్న శంకర్‌నాయక్

తుర్కపల్లి: మండలంలోని బీల్యా తండాకు చెందిన మైత్రి బంజరా యూత్ యువకులకు మంగళవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, భాస్కర్‌రెడ్డి, రఘు, సుధాకర్‌నాయక్, బిచ్చునాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ బహూకరణ

రామన్నపేట : బాసర ట్రిపుల్‌ఐటీలో బీటెక్ పూర్తి చేసిన సిరిపురం గ్రామానికి చెందిన తుంగ సాయికృష్ణకు మంగళవారం సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్‌రెడ్డి, వార్డుసభ్యుడు కూనూరు ముత్తయ్య ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగ యాదగిరి, బండ శ్రీనివాస్‌రెడ్డి, కంకల సతీష్, రమేష్ పాల్గొన్నారు.


ల్యాప్‌టాప్ అందజేస్తున్న నాయకులు

సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భువనగిరి మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, నోముల పరమేశ్వర్ రెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, కంచు మల్లయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

అడ్డగూడూరు : మండల పరిధిలోని బొడ్డుగూడెం , మానాయికుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బాబుమహేజన్,కందారి సైదులు, ఆసర్ల మహేందర్, బుర్ర అనిల్, కుమార్, పరమేష్, అరవింద్, భరత్, మంటిపల్లి సతీష్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలి

యాదగిరిగుట్ట : యాదాద్రి కొండ చుట్టూ వేసిన రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సల్లపోచమ్మవాడ, గాంధీనగర్, యాదగిరిపల్లి ప్రాంతాల్లో ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ యాదగిరిపల్లికి చెందిన సీస కృష్ణగౌడ్ మంగళవారం వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశా రు. ర్యాంప్‌లు లేకపోవడంతో కాలినడకన వెళ్లే ప్రజలకు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

ఆలేరురూరల్ : వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి ఎన్నికలప్పుడే హామీలు గుర్తుకు వస్తాయని ఎద్దేవ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, జహంగీర్, అమృతం నర్సింహ, సుభాష్, కటకం రాజు, రమేష్, ఎద్దులు, ఆంజనేయులు, పత్తిరాములు, వెంకటేష్, హనుమంతు శ్రీధర్, రాజు, మురళి, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్ల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని మాదాపూర్, పల్లెపహాడ్ గ్రామాల్లో గల హెల్త్ సబ్‌సెంటర్‌లను స్టేట్ అబ్జర్వర్ హరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబర్ సెంటర్‌ల నిర్వహణ, సౌకర్యాల తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సీహెచ్ రాజయ్య, డాక్టర్ రాహుల్‌కుమార్‌గౌడ్, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బొమ్మలరామారం : రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని రేషన్ డీలర్ల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వీ వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఎన్ని ఆందోళనలు, నిరసనలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రేషన్ డీలర్‌ల సమాఖ్య నాయకులు రవి, రాజు, తాడెం ఆంజనేయులు, ప్రకాష్, దశరథ, శివ కుమార్ పాల్గొన్నారు.

చేపల పెంపకంలో చికెన్ వ్యర్థాలు వాడొద్దు

భువనగిరిటౌన్: చేపల పెంపకంలో చికెన్ వ్యర్థాలు వాడొద్దని జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేపల పెంపకానికి ఫిష్ ఫుడ్, చేపల దాణా, ఫిష్ పిల్లెట్స్‌కు బదులుగా చికెన్ వేస్ట్, పాడైపోయిన పదార్థాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. చేపల పెంపకానికి చికెన్ వేస్ట్ తదితర నిషేధిత పదార్థాలు వాడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గోవధను నియంత్రించాలని ఫిర్యాదు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ కార్యకర్తలు

రాజాపేట : గోవధను నియంత్రించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి బూర్గు సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బోగ జ్ఞానేందర్, గోరక్ష ప్రముఖ్ మార్క శ్రవణ్‌కుమార్, నాయకులు సట్టు నాని, సాయినాథ్, అమర్, కార్తీక్, భాస్కర్, శ్రీధర్, రాము, సాయి, మణి, అవినాష్, చింటూ, ప్రవీణ్, విఘ్నేష్, శివ పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

ఆత్మకూరు(ఎం) : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన నోటీసులను పంచాయతీ కార్మికులు మంగళవారం సర్పంచ్ జన్నాయికోడె నగేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూరెల్ల కృష్ణయ్య మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధనకు ఈ నెల 16నుంచి సమ్మె చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాగటి శ్రీనువాస్, లక్ష్మయ్య, ముత్తయ్య, నర్సింహ, యాదయ్య, లక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: వచ్చే నెల 6నుంచి గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సమ్మె నోటీసులను పలువురు గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ శ్రీవాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాదమ్మ, ఈశ్వరయ్య, బాలయ్య, మల్లేష్, రమేష్, రామరావు, మార్కండేయ, హేమలత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

బీబీనగర్ : మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన రైతు రక్తిని భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రైతు బీమా ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి మంగళవారం మృతుడి కుటంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అండాలు అశోక్, మాజీ సర్పంచ్ వసంతరాములు, జక్కి నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్‌గౌడ్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి

బొమ్మలరామారం : ముదిరాజ్‌ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బల్‌రాం అన్నారు.మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ కుషంగల సత్యనారయణ, సంఘం మండల నాయకులు కుక్కదువ్వ గణేష్, రవిశంకర్, గణేష్, జింక నరేందర్,భాను, శ్రీహరి పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను పరిరక్షించాలి

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలోని సర్వే నంబర్ 216లో నిరుపేదల కోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను పరిరక్షించాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. మంగళవారం మండలంలోని బేగంపేటలో నిర్వహించిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1945లో పార్టీ ఆధ్వర్యంలో పేదలకు భూములు పంచామని, నేడు ఆ భూములు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. కొందరు బడాబాబులు 216 సర్వే నంబర్‌లో పెద్దపెద్ద చెట్లను నరికి, గుట్టలను తొలుస్తూ అసైండ్ భూమిని కబ్జా చేసే పనిలో ఉన్నారని వాపోయారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు మూల పోచయ్య, వెంకటయ్య, బి.వెంకటయ్య, లింగం పాల్గొన్నారు.